# స్వచ్ఛభారత్‌పై అవగాహన పెంచాలి

మాధవధార, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన పెరిగిందని, స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని జోన్-4 సహాయ కమిషనర్ ఎస్. రమణమూర్తి పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభించి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆదివారం మర్రిపాలెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్ని స్వచ్ఛ విశాఖలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా స్వచ్ఛభారత్‌ను విజయవంతంగా చేపడుతున్నామని సహాయ వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రిపాలెంలో ర్యాలీ నిర్వహించారు.




స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న జెడ్సీ